

సచివాలయంలో ఘనంగా బోనాలు

3 లో..


నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

TGTEL/25/A0784



రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.

మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.

9100900918
9100900931



ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | శుక్రవారం | 18 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 46 | పేజీలు : 8 | వెల : 4/-




బీఆర్ఎస్ నుంచి మెల్లగా కవిత దూరం అయిపోతున్నట్లు ప్రస్తుత పరిణామాలు తెలియజేస్తున్నాయి. బీఆర్ఎస్ నాయకురాలు కల్వ కుంట్ల కవిత కాస్తా జాగృతి కవితగా ముద్ర వేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దిశగాను రాష్ట్రంలోనే పలు అంశాలపై ఆందోళనలతో దూకుడు పెంచుతున్నారు. బీఆర్ఎస్ లో అన్న కేటీఆర్ తండ్రి కేసీఆర్ ఉండగానే తనకు సరైన రాజకీయ న్యాయం జరగడం లేదన్న ఆందోళనలో కవితలో ఉన్నట్లు ఆమె సన్నిహితులు సైతం పేర్కొంటున్నారు.

# ఇక సొంత బాటే?

- చెప్పకనే చెప్పిన కవిత
- బీఆర్ఎస్ పై పరోక్ష విమర్శలు
- జాగృతి పేరుతోనే జనంలోకి?
- తెలంగాణలోనూ వైఎస్ ఫ్యామిలీ తరహా ఎపిసోడ్
- బీఆర్ఎస్‌కు కలవరపాటు తప్పదా?

**నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో:**

బీఆర్ఎస్‌తో కల్వకుంట్ల కవితకు ఇంకా బంధముందా అన్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడేట్లు కనిపిస్తోంది. తాజాగా కవిత చేసిన వ్యాఖ్యలతో ఇదే విషయం రుజువవుతోంది. బీఆర్ఎస్ నుంచి మెల్లగా కవిత దూరం అయిపోతున్నట్లు ప్రస్తుత పరిణామాలు తెలియజేస్తున్నాయి. బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత కాస్తా జాగృతి కవితగా ముద్ర వేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దిశగాను రాష్ట్రంలోనే పలు అంశాలపై ఆందోళనలతో దూకుడు పెంచుతున్నారు. బీఆర్ఎస్‌లో అన్న కేటీఆర్ తండ్రి కేసీఆర్ ఉండగానే తనకుసరైన రాజకీయ న్యాయం జరగడంలేదన్న ఆందోళనలో కవితలో ఉన్నట్లు ఆమె సన్నిహితులు సైతం పేర్కొంటున్నారు. ఈ క్రమంలోనే

మిగతా 2వ పేజీలో..

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే



ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా

- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టి కోసం మహా రాష్ట్ర సిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలు కాదు.. ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు
- విలన్లు ఎప్పుడూ క్లైమాక్స్‌లోనే అరెస్ట్ అవుతారు

ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని, వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు. కేంద్రంతో చర్చలు జరపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే,

మిగతా 2వ పేజీలో..



## సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్

2 లో..


## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట



## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

- గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి వివేక్

3 లో..



## నటి రన్యారావుకు ఏడాది జైలు

- స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు

3 లో..

# ఉనికి చాటుకునేందుకు హరీష్‌రావు యత్నం

- పసలేని వాదనలతో ప్రజలను తప్పదోవ పట్టించే చర్యలు
- అసెంబ్లీలో దమ్ముంటే ప్రాజెక్టులపై చర్చకు కెసిఆర్ రావాలి
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

హరీష్‌రావు ఆరు అడుగులు పెరిగాడే తప్ప అర అంగుళం మెదడు పెంచుకోలేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ విమర్శించారు. హరీష్ రావు వాదనలలో పసలేదన్నారు. ఢిల్లీ మీటింగ్‌లో ఏం జరిగిందో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చెప్పిన తర్వాత హరీష్ రావు పిచ్చి వాగుడు వాగుతూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సిఎంల భేటీపై హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మీటింగ్‌లో ఏయే అంశాలు మాట్లాడారో సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి చెప్పినా కూడా హరీష్ రావు మెదడుకు ఎక్కనట్టు ఉంది అంటూ సెటైర్ విసిరారు. హరీష్ అడ్డగోలు వాదనతో, అర్థం లేని తర్కంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. సీఎం మాట్లాడగానే ఏదోఒకటి మాట్లాడి తన ఉనికిని చాటు కోవాలన్న తపన తప్ప హరీష్‌రావుకు రాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

# పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- ప్రాజెక్టులకు అసవరమైన భూ సేకరణకు మద్దతు
- సిఎం రేవంత్‌కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు

మిగతా 3వ పేజీలో..





## హెచ్‌సిఎ అక్రమాలపై ఇడి ఫోకస్

- ఐదుగురిపై కేసులు

3 లో..





## స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్

- కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ

3 లో..






## గాంధీ ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు

- అధికారుల తీరుపై మండిపడ్డ హెచ్ఆర్‌సి

4 లో..

# ఆరోపణలకు మూల్యం తప్పదు

- క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా
- సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు.సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా

మిగతా 2వ పేజీలో..

# రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు


- బిఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు
- కెటిఆర్‌పై చిల్లర విమర్శలు మానాలి
- బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటి పైన దాడి, నా క్యాంపు కార్యాలయం, పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపైన, సునీత లక్ష్మారెడ్డి పైన , మర్రి రాజశేఖర్ రెడ్డిపైన దాడి చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు కరువై హత్యలు, ఎక్కువ అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ఆదాయం పడిపోయింది. చిల్లర మాటలు బంద్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశాడు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే మా కేటీఆర్‌కు ఏం సంబంధం. ఆ రిపోర్ట్ నీ దగ్గర ఏమైనా ఉంటే రేవంత్ రెడ్డి ముక్కులో పెట్టు-కో. ఈడీ ఎందుకు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చెయ్యడం లేదు, కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డికి అండగా ఉంటు-న్నాడు. కేంద్రంతో సఖ్యతతో ఉంటానని పేరుకే అంటున్నావు, నీ వల్ల రాష్ట్రానికి ఒక్క ఉపయోగం జరగలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేటీఆర్ పైన చేసిన ఆరోపణల్లో రుజువు ఉంటే చూపించు లేదంటే

మిగతా 3వ పేజీలో..




## భూ కుంభకోణం

- రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్

కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంక వాద్రా భర్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది.

2 లో..



## బండి.. రండి!

- ఫోన్ ట్యాపింగ్ కేసు
- కేంద్రమంత్రికి సిట్ నోటీసులు

3 లో..

# కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**

భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్‌వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ- శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ

మిగతా 3వ పేజీలో..

# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

**గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత**



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఇంజినీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా

**19నుంచి అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదల**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణ ఇంజినీరింగ్ కాలేజిల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. ప్రైవేట్ కాలేజీల్లో 2025-26గానూ ఉన్నత విద్యా మండలి ఈ షెడ్యూల్ విడుదల చేయగా.. జూలై 19నుంచి ఈ అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయి. అగస్టు 10 వరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు. ఎప్‌సెట్, సీసీబీ, జోసా షెడ్యూల్‌కు అనుగుణంగా దీనిని రూపొందించారు. అప్లికేషన్లతో పాటు ఇతర వివరాల కోసం అధికార వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ఉన్నత విద్యా మండలి సూచించింది.దరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా లేదా నేరుగా కళాశాలలో సమర్పించవచ్చు. అభ్యర్థులు కళాశాల మేనేజ్‌మెంట్ పేరుతో డిమాండ్ డ్రాఫ్ట్ లేదా పేమెంట్ గేట్‌వే ద్వారా రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించాలి. ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ కళాశాలలకు దరఖాస్తు చేయాలనుకుంటే, ప్రతి కళాశాలకు ప్రత్యేకంగా దరఖాస్తు, రుసుము చెల్లించాలి. అర్హత పరీక్షలో 50శాతం మార్కులు లేదా 10 పాయింట్ల స్కేల్‌పై 5 ఈఏఆ సాధించిన కఒ లేదా కఒ స్పాన్సర్డ్ అభ్య ర్థులను భర్తీ చేయవచ్చు. వీరికి సీట్లలో 15శాతం వరకు అవకాశం కల్పించారు. ఎన్‌ఆర్ఐ కోటాలో ఖాళీగాఉన్న సీట్లను నిట్ మెయిన్స్ ఆల్ ఇండియా ర్యాంక్ పొందిన అభ్యర్థులతో భర్తీ చేయాలి. వీరు అర్హత పరీక్షలో 45శాతం కంటే ఎక్కువ మార్కులు పొంది ఉండాలి. పైన పేర్కొన్న కేటగిరీల తర్వాత మిగిలిన సీట్లను అర్హత సాధించిన అభ్యర్థు లతో మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలి. ఇంకా సీట్లు ఖాళీగా ఉంటే, అర్హత పరీక్షలో 45శాతం రిజర్వ్డ్ కేటగిరీల అభ్యర్థుల కు 40శాతం మార్కులు సాధించిన అభ్యర్థులతో భర్తీ చేయాలి.

# భూమి కుంభకోణం కేసు

**రాబర్ట్ వాద్రాపై ఈడీ ఛార్జ్‌షీట్**



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంక వాద్రా భర్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్‌లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్‌షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్‌ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్ మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ ముటేషన్‌ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకు వచ్చింది.ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికో పుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సం బంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరె క్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్‌లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్‌లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్‌ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అదే తాను భాజపాలో చేరి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

# ఆరోపణలకు మూల్యం తప్పదు

మొదటిపేజీ తరువాయి..

ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవందత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చుకునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు.

# సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి

- ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటు
- రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు
- కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరిన సిఎం రేవంత్



**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో సెమీ కండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ఐటీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. రాష్ట్రంలో అధునాతన సౌకర్యాలు, పరిశోధన కేంద్రాలు ఉన్నందున మైక్రో ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబులతో కలసి ఆయన కేంద్రమంత్రిని కలిసారు. రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్స్ పార్క్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ ఇప్పటికే పరిశోధనా సౌకర్యాలతో, సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులతో ముందంజలో ఉన్నదని సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉద్యోగాలు, పెట్టుబడులు పెరగడంతోపాటు, దేశీయ టెక్నాలజీ రంగానికి తెలంగాణ కీలక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజె క్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. దీంతో పాటు కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు వేగవంతమైన సేవలు అందించాలన్నారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానాన్ని పెంచి, హైదరాబాద్‌లో రద్దీ తగ్గిస్తుందని సీఎం తెలిపారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడరేవుకు రైలు మార్గం మంజూరు చేయాలని కోరారు. ఈ మార్గం ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కిమీ అంచనా వ్యయం రూ.2,677 కోట్లు-), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. అంచనా వ్యయం రూ.2వేల కోట్లు-, డోర్నకల్ -గద్వాల (296కిమీ అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కిమీ అంచనా వ్యయం రూ.2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఈ మార్గాలు రాష్ట్రం లో అనుసంధానత, పారిశ్రామిక, వ్యవ సాయ ఎగుమతులకు ఎంతో దోహదపడతా యని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీమంత్రి శ్రీధర్‌బాబు,నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చే విషయంలో సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# ఇక సొంత బాటే?

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్‌లో ఉండి నలిగే కంటే సొంత బాట పట్టడమే మేలన్న అభి ప్రాయానికి వచ్చారా అని ప్రస్తుతం కవిత చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తు న్నాయి. ఈ నేపథ్యంలోనే కవిత మాత్రం సొంతంగానే అడుగులు వేస్తు న్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని తన అభిప్రాయం స్పష్టం చేసారు. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారని.. అది సరి కాదని వ్యాఖ్యానించి తాను ఆ పార్టీకి దూరమవుతన్నట్లుగా కవిత స్పష్టమైన సంతకేతాలిచ్చారు. తన పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్‌కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని కవిత చెప్పుకొచ్చారు. వారు స్పందించకపోవటాన్ని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. దీంతో కవిత ఒంటరి పయనం అని స్పష్టంగా అర్థమవుతోంది. అయితే కవితా రాజకీయ మనుగడకు ఏదైనా ఒక అంశం అస్త్రంగా అందాలి. ఆ విషయంలోనూ జాగ్రత్తగా వ్యవహరిస్తున్న కవిత బీసీ రిజర్వేసన్ల అంశాన్ని గట్టిగానే పట్టుకొన్నారు. రాజకీయాలలోనూ బీసీలకు మద్దతుగా 42 శాతం రిజర్వేషన్లు వారికి దక్కాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఏకంగా ఆందోళనలు సైతం చేశారు. ఇలా బీసీ అజెండాను తన భుజాన వేసుకొన్నారు. స్థానిక ఎన్నికల్లో ఆ రిజర్వేషన్ కోటాతోనే ముందుకు వెళ్ళాలని అన్ని పార్టీలకు ఆమె కోరారు. దాంతో ఆమె బీసీలను దగ్గర చేసుకుని పార్టీ పెడతారు అన్న ప్రచారం నిన్నా మొన్నా దాకా సాగింది. ఇపుడు జరుగుతున్న ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే అవి నిజమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**జాగృతి నే రాజకీయ పార్టీగా మల్చుతారా..? లేక..?**

బీఆర్ఎస్‌కు తాను దూరమన్న స్పష్టమైన సంకేతాలిచ్చిన కల్వకుంట్ల కవిత ఇక సొంత రాజకీయ బాటను ఎంచుకొన్నట్లు స్పష్టమవుతోంది. తాను స్థాపించిన తెలంగాణ జాగృతి సంస్థ తరపునే ప్రస్తుతం ఆమె ఆందోళనలు వివిధ కార్యక్రమాలు సొంతంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ జాగృతిని అంటి పెట్టుకొని మరోసారి ప్రాంతీయ సెంటిమెంటుతో ఆమె రాజకీయంగా ఎదిగే ప్రయత్నం చేస్తున్నారా అన్న చర్చకూడా సాగుతోంది. టీఆర్ఎస్ పార్టీ కాస్త బీఆర్ఎస్ గా మారాక తెలంగాణ సెంటిమెంటు అస్త్రం మాత్రం కేసీఆర్ నుంచి చేజారిందన్న చర్చ సాగుతోంది. ఈ తరుణంలో తెలంగాణ జాగృతి పేరుతో దూకుడు పెంచడం ద్వారా ఆమె ప్రాంతీయ సెంటిమెంటను హైజాక్ చేస్తారా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మరోవైపు రేవంత్ రెడ్డి సర్కార్ ను కవిత వెనకేసుకొని రావడం కూడా ఇపుడు చర్చాంశనీయంగా మారింది. వివిధ అంశాలలో రేవంత్ రెడ్డి సర్కార్ పై కవిత విమర్శలు చేసినా బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ తెవడంపై కాంగ్రెస్ సర్కార్ చేసింది కరెక్ట్ బీఆర్ఎస్ చేస్తోంది రాంగ్ అని చెప్పేశారు. దీంతో కవిత రాజకీయ భవిష్యత్తుపై ఈ కోణంలోనూ చర్చ సాగుతోంది. మొన్నటి వరకు కాంగ్రెస్ అంటే ఒంటి కాలి మీద లేచే కవితా అందునా కేసీఆర్ కుమార్తెగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం బాగుందని బాహాటంగా సమర్ధించడం అంటే కవిత ఆలోచనలు వ్యూహాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. బీఆర్ఎస్ దే తప్పు అని ఆమె చెప్పడమూ ఆలోచించాల్సిందే అంటున్నారు.

ఇదిలా ఉంటే లిక్కర్ స్కాం లో గత ఏడాది తీహార్ జైలుకు వెళ్ళి వచ్చిన కవిత నాటి నుంచే పార్టీ తీరు మీద అసహనంగా ఉంటున్నారని అంటున్నారు. తనకు పార్టీలో మద్దతు దక్కడం లేదని ఆమె ఆవేదన చెందుతున్నారు అని అంటున్నారు దాంతో ఆమె తన దారి తాను చూసుకుంటున్నట్లుగానే కనిపిస్తోంది. ఆమె తాజాగా కాంగ్రెస్ ని పొగడం తో ఆమె ఆ పార్టీ పట్ల సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నారా అన్నదిచర్చగా ఉంది. కాంగ్రెస్ మహా సముద్రం. జాతీయ పార్టీ. అక్కడ అవకాశాలు బాగానే ఉంటాయి. పైగా కవిత కేసీఆర్ కుమార్తె కావడంతో ఆమె వస్తే కనుక ప్రయారిటీ బాగానే ఉంటుందని కూడా చర్చ సాగుతోంది. అయితే సొంతంగా పార్టీ పెట్టి ముందు తన బలాన్ని నిరూపించుకున్న తరువాత అపుడు కాంగ్రెస్ లో చేరేందుకు చూస్తే రాజకీయ లాభం బాగా ఉంటుందని కవిత ఆలోచిస్తున్నారా అన్నది మరో చర్చగా ఉంది ఏది ఏమైనా కవిత మా ఇంటి ఆడపడుచు అయినా రాజకీయంగా ఆమె కాదని కల్వకుంట్ల ఫ్యామిలీ డిసైడ్ అయిన రోజునే కవిత అసలు రాజకీయం మొదలవుతుందని అంటున్నారు. జరుగు తున్న పరిణామాలు చూస్తే ఆ రోజు ఎంతో దూరంలో లేదని అంటున్నారు.

# ఉనికి చాటుకునేందుకు హరీష్‌రావు యత్నం

మొదటిపేజీ తరువాయి..

ప్రయోజనాలు ముఖ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు సవాల్ విసిరారన్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనండి లేదా తామే ఫామ్ హౌస్‌కు వచ్చి అక్కడ మాక్ అసెంబ్లీ పెడుతాము పాల్గొనండి అని సవాల్ చేస్తే అక్కడ నుంచి నోరు లేవలేదన్నారు. మళ్ళీ సిగ్గు లేకుండా సవాళ్ల గురించి మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రాజెక్టులు కట్టుకున్నా సమస్య లేదు. రాయలసీమను రతనాల సీమ చేస్తాను. బెసిన్లు లేవు, భేషజాలు లేవు అని కేసీఆర్ అంటేనే కదా ఈరోజు వాళ్ళు బనకచర్ల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలు కడుతున్నది. తెలంగాణకు ద్రోహం చేసి మళ్లీ మీరే సిగ్గులేకుండా కాంగ్రెస్ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారు. మీకు దమ్ముంటే అసెంబ్లీలో పెట్టే చర్చలకు నువ్వు, మీ మామ కేసీఆర్ వచ్చి మీ వాదన చెప్పండని సవాల్ చేశారు.అప్పుడు ఎవరు ఏంటో తెలుస్తుందని అన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి కోడిగుడ్డు మీద ఈకలు పీకుదామని చూస్తే జనం నమ్మరంటూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.ఇలాంటి వాదనలు కట్టిపెట్టాలని అన్నారు. బిఆర్ఎస్ నేతలు తమ అవినీతిని కప్పిపుచ్చుకునేం దుకు ఇలాంటి పసలేని వాదనలు చేస్తున్నారని మహేశ్ కుమార్ అన్నారు.

## కూరగాయల బతుకమ్మతో స్వాగతం

**ములుగు- నేటి ప్రభాత సూర్య :** ములుగ గిరిజన భవనంలో గురువారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి వేడుకలలో భాగంగా మంత్రి సీతక్కకు స్వాగతం పలికేందుకు వినూత్నంగా కూరగాయలతో బతుకమ్మలను పేర్చారు. ఓ బతుకమ్మను మంత్రి సీతక్క తన తలపై పెట్టుకుని ముందుకు నడవసాగింది. అంతలోనే ఉన్నట్టుండి.. బతుకమ్మ కూలిపోయింది. దీంతో కూరగాయలన్ని చెల్లాచెదురైపోయాయి. ఉన్న కూరగాయలను సర్దుకుని మంత్రి సీతక్క ముందుకు నడచింది.

# కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే

మొదటిపేజీ తరువాయి..



నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీర లు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకాలన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు. ఆయనతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు రేవంత్ తెలిపారు. నదుల అనుసంధానం కోసం కేంద్రం ప్రయత్ని స్తోంది. ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాం హౌస్‌కు వెళ్లాలా? అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి? హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసు కున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటున్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిసానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్ అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని..వ్యూహాత్మకంగా వ్యవహ రిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నా మని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాలేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ దిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# నటి రన్యారావుకు ఏడాది జైలు


## స్మగ్లింగ్ నివారణ బోర్డు కీలక ఉత్తర్వులు



**బెంగళూరు :** అక్రమంగా బంగారం తీసుకొస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి సంచలనం సృష్టించిన కన్నడ నటి రనారావు కేసులో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. రన్యారావుకు ఏడాది పాటు జైలు శిక్ష పడింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో రన్యారావుతో పాటు- మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అక్రమ రవాణాకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్న నేపథ్యంలో శిక్షా కాలంలో వారు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదని తెలిపింది. దీంతో ముగ్గురు నిందితులు ఏడాది పాటు- జైల్లోనే ఉండాల్సిఉంది. ఈ కేసులో ప్రతి మూడు నెలలకు ఒకసారి విచారణలు జరుగుతాయని పేర్కొంది. ఇలా ఏడాది వరకు కొనసాగుతాయని వెల్లడించింది. దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ మార్చి తొలి వారంలో రన్యారావు బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆమె నుంచి 14.3 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఇక, అక్రమంగా బంగారం తరలించడంలో రన్యారావు సహచరులైన తరుణ్ కొండూరు రాజు, సాహిల్ జైన్‌లు కీలక పాత్ర పోషించినట్లు- దర్యాప్తులో వెల్లడైంది. దీంతో వారిని కూడా అధికారులు అరెస్టు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## కేంద్రమంత్రి బండికి సిట్ నోటీసులు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల24న విచారణకు రావాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కి సిట్ నోటీసులు జారీచేసింది. కేంద్ర మంత్రితోపాటు పీఆర్వో, పీఏలకూ సిట్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ లో స్టేట్ మెంట్ ఇచ్చేందుకు బండి సంజయ్ అంగీకరించారు. అదేరోజు పీఆర్వో మధు, పీఏ ప్రవీణ్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయనున్నారు. గురువారం కేంద్ర మంత్రి నివాసానికి వచ్చిన సిట్ అధికారులు నోటీసులందించారు. కొద్దిరోజుల క్రితమే బండి సంజయ్ వ్యక్తిగత డ్రైవర్ రమేశ్ ను పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కాగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివిధ పార్టీలకు చెందిన ఫోన్లను గత ప్రభుత్వం ట్యాపింగ్ చేసిందనే ఆరోపణలున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ముఖ్య నేతల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రావడంతో సిట్ పలువురు నేతలను పిలిచి వాంగ్మూలం తీసుకుంటోంది. తాజా బండి సంజయ్ స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయనుంది. గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు.

# నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం



**హైదరాబాద్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం ప్రాంతంలో పలుచోట్ల వర్షం పడదంతోప్రజలు ఊరట చెందారు. కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్‌పురి, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు- కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు.



# సచివాలయంలో ఘనంగా బోనాలు

## ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

- గత ప్రభుత్వం డబుల్ ఇళ్లతో మోసం
- ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి వివేక్




**మెదక్- నేటి ప్రభాత సూర్య :**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం మెదక్‌లో ఇందిరా మహిళాశక్తి సంబురాలు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి విడత నిదిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని.. వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలకు పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన అందరికీ సర్కార్ పథకాలు ఇస్తున్నామని.. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీన్లు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు రావాల్సిన నిధుల విషయంలో బీజేపీ ఎంపీలు కృషి చేయాలని అన్నారు మంత్రి వివేక్. హామీల అమలుపై ప్రతి నెల రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజా పాలనలో ప్రజల సమస్యలకోసం కంకణ బద్ధులై పనిచేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయని. 60 వేల కోట్ల అప్పులు రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్లకు టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని అన్నారు. ఖజానా మొత్తం ఖాళీ అయిందని.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసిందని మంత్రి వివేక్ అన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ నియోజకవర్గంలో 9 వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు మంత్రి వివేక్. ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించాయని.. ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలని గరీబి హటావో స్కీం తీసుకొచ్చారని.. బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఎంపిరఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌సిఎ అక్రమాలపై ఇడి ఫోకస్

## ఐదుగురిపై కేసులు నమోదు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో జరిగిన ఆర్థిక అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫోకస్ చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఐదుగురిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. ఈ కేసులో హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాసరావు, సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, అధ్యక్షురాలు కవిత యాదవ్‌లపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల కింద నమోదైంది. గతంలో హెచ్‌సిఎకు సంబంధించి నమోదైన రెండు కేసులను కలిపి ఈడీ కొత్త కేసును రిజిస్టర్ చేసింది. బీసీసీఐ నుంచి వచ్చిన నిధులలో భారీగా మనీలాండరింగ్ జరిగినట్లు- ఈడీ అనుమానిస్తోంది. ఈ నిధుల దుర్వినియోగం, అక్రమ లావాదేవీలపై లోతైన దర్యాప్తు చేపట్టేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ కేసులో నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు ఈడీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులు తెలంగాణ సీఐడీ కస్టడీలో ఉన్నారు. సీఐడీ విచారణ పూర్తయిన వెంటనే ఈడీ వారిని తమ కస్టడీలోకి తీసుకుని మరింత లోతుగా దర్యాప్తు చేయనుంది. హెచ్‌సిఎలో జరిగిన ఆర్థిక అక్రమాలు, నకిలీ పత్రాల సృష్టి, ఐపీఎల్ టికెట్ల అక్రమ విక్రయాలు, ఆటగాళ్ల ఎంపికలో అవకతవకలు వంటి ఆరోపణలు ఈ కేసును మరింత సంక్లిష్టంగా మార్చాయి. జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి నకిలీ పత్రాలను ఉపయోగించారని, శ్రీచక్ర క్రికెట్ క్లబ్‌ను అక్రమంగా ఏర్పాటు- చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా ఈడీ ఈ కేసులో జోక్యం చేసుకుంది. సీఐడీ ఇప్పటికే నిందితులను ఆరు రోజుల కస్టడీలోకి తీసుకుని విచారణ జరుపుతోంది. ఈ విచారణలో రూ.170 కోట్ల ఆర్థిక కుంభకోణం, ఐపీఎల్ 2025 సీజన్‌లో టికెట్ బ్లాక్‌మెయిల్, నిధుల దుర్వినియోగం వంటి కీలక విషయాలు బయట పడ్డాయి. ఈడీ ఈ విషయాలను మరింత లోతుగా పరిశీలించి, నిధుల గురించి పూర్తి వివరాలను సేకరించేందుకు ఎఫ్ఐఆర్, రిమాండ్ రిపోర్టులు, వాంగ్మూలాలను అందజేయాలని సీఐడీని కోరింది. 2019 నుంచి 2022 వరకు జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని సీఐడీ, ఈడీని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కోరింది. ఈ కేసులో ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. ఈడీ ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తూ, నిందితుల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు సన్నద్ధమవుతోంది. ఈ దర్యాప్తు ఫలితాలు ఐఈఆలో దీర్ఘకాలంగా జరుగుతున్న అవినీతిని బయటపెట్టే అవకాశం ఉంది.




# స్వచ్ఛ షహర్‌గా హైదరాబాద్ ఎంపిక

## కేంద్రమంత్రి నుంచి అవార్డు స్వీకరణ

**న్యూఢిల్లీ - నేటి ప్రభాత సూర్య :**

తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా హైదరాబాద్ ఎంపికయ్యింది. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు.

# ఆయన భరోసాయే...కొండంత అండా

- నోటి నుంచి మాట వస్తే చాలు అమలు చేసి తీరుతాడు
- అందుకే జనం మెచ్చిన నేతగా ఎదిగిన కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి
- ఆయన్ని మంత్రిగా చూడాలని ఆశపడుతున్న మునుగోడు జనం

**నేటి ప్రభాత సూర్య -ఎడిటర్(పాలగోని రాజేష్):**



నేతల మాటలకు విలువ లేదు...హామీల అమలుకు భరోసా లేదు అనే రోజులివి. ఇలాంటి రాజకీయాలున్న నేటి సమాజంలో జనం కోసం నేనున్నానంటూ నిలిచే నేతగా ఎదిగారు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి. భ్రష్టు పట్టిన రాజకీయాలలో ఓ తులసి మొక్కగా జనం గుండె చప్పుడు వింటూ ప్రజల్లో మనస్సులో నాటుకుపోయారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. అందుకే మునుగోడు నియోజకవర్గం ప్రజలు ఆయన్నంటే అంతగా అభిమానిస్తారు. మాట ఇస్తే చాలు కచ్చితంగా అమలు చేసి చూపుతారు. పేదోడి భుజం తట్టి భరోసా ఇస్తే చాలు వారికి కొండంత ధైర్యంగా మారుతారు. అలాంటి భరోసాతో నేడు ఓ కుటుంబానికి అండగా నిలిచారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

వివరాలలోకి వెళ్తే, మునుగోడు నియోజకవర్గం మర్రి గూడ మండలంలోని యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన, చామకూరి తిరుపతయ్య రెండు సంవత్సరాల క్రితం కుటుంబంతో ఆవేశంతో పాయిజన్ తీసుకున్నాడు. ఆసుపత్రంలో చేర్పించి లక్షలలు అప్పులు చేసి చికిత్స అందించినప్పటికీ, బ్రతికాడు కానీ కదలలేదు, మెదలలేదు, ఎవరిని గుర్తుపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఎదిగిన కొడుకు జీవచ్ఛవంలో ఇంట్లో ఉండడంతో, ఆ తల్లిదండ్రులు అనుభవించిన అవేదన అంతాఇంతా కాదు. కొడుకు పరిస్తితి ఇలా వుంటే అతని భారం మోస్తున్న భార్య నర్మదకు తన భర్త అనారోగ్యం కోసం చేసే ఖర్చు అదనపు భారంగా మారింది. తన భర్త మెరుగైన చికిత్స కోసం, ఉన్న అరఎకరం భూమి అమ్మింది నర్మద, తనకున్న ఇద్దరు చిన్న పిల్లలతో పాటు జీవచ్ఛవంలా మారిన భర్తకు సేవ చేస్తూ, కూలీ పని చేసుకుంటూ జీవనం వెల దీస్తోంది. జూన్ 27న గ్రామసమస్యలు తెలుసుకోవ డానికి, నేరుగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి యరుగండ్ల పల్లి గ్రామానికి, మార్నింగ్ వాక్ కి వెళ్లిన, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి, తిరుపతయ్య పడుతున్న ఇబ్బందిని వారి కుటుంబం పడు తున్న, ఆవేదనను స్థానిక నాయకులు తీసుకెళ్లారు..

ఆ రోజే తిరుపతయ్య తిరిగి నయం అవ్వడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని, మాట ఇస్తూనే ధైర్యం, కోల్పోవద్దని, మీకు నేనున్నానన్నారు రాజగోపాల్ రెడ్డి ఇచ్చినమాట ప్రకారం గురువారం, హైదరాబాదులోని, యశోద ఆసుపత్రిలో తిరుపతయ్యకు చికిత్స చేయిస్తున్నారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి ఆదే శంతో, యరుగండ్లపల్లి కాంగ్రెస్ నాయకులు,తిరుపతయ్యను యశోద ఆసుపత్రికి తీసుకెళ్లడంతో చికిత్సప్రారంభించారు. తిరుపతయ్య తిరిగి కోలుకోవ డానికి మానవ ప్రయత్నంగా తనవంతు సహకారం అందిస్తానని, ఇచ్చిన మాట ప్రకారం తిరుపతియ్యకు చికిత్సచేయిస్తుండడంతో, కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చినట్లయింది. రాజన్న చేస్తున్న ప్రజాసేవకు ప్రజలు జేజేలు కొడుతున్నారు. పదవిని సైతం మునుగోడు ప్రజలకోసం త్యాగం చేసిన చరిత్ర కలిగిన కోమిటిరెడ్డికి మంత్రి పదవిస్తే ఫ్లోరోసిస్ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కచ్చితంగా మంత్రి పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బీబీ నగర్, సదాశివపేట, జడ్చర్లలో సోదాలు జరిగాయి. బీబీనగర్‌లో లెక్క చూపని రూ.61,430 నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ.. 12 మంది ఏజెంట్లను గుర్తించింది. జడ్చర్లలో రూ.30,900, సదాశివపేటలో రూ.5,500 నగదును స్వాధీనం చేసుకుంది. జారీ చేయాల్సిన భారీగా రిజిస్ట్రేషన్ దస్త్రాలను సిబ్బంది తమ వద్దే ఉంచుకున్నట్లు- ఏసీబీ నిర్ధరించింది. కార్యాలయాల్లో సీసీ కెమెరాలు లేనట్టు- గుర్తించింది. ఏజెంట్ల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఎసిబి రంగంలోకి దిగింది.

## శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. సీబీఐ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపించారు. ఓంఎసీకి అక్రమంగా మైనింగ్ లీజు అప్పగించారని అన్నారు. ఓఎంసీకి లీజు కేటాయించేలా శ్రీలక్ష్మి చొరవతీసుకున్నారని కోర్టుకు వివరించారు. పలు దరఖాస్తులు వచ్చినా ఓఎంసీకి లీజు వచ్చేలా చూశారని తెలిపారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారనడానికి ఆధారాలు ఉన్నాయని, సాక్ష్యాధారాలు పరిశీలించిన తర్వాతే సీబీఐ కోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు. సబిత, కృపానందం కేసును తనకు అన్వయించుకోవడం సరికాదని.. శ్రీలక్ష్మి రివిజన్ పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. వాదనలు విన్న ధర్మాసనం విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

# బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన
- న్యాయనిపుణులతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం




**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

## పునరుత్పాదక ఇంధనాలపై సహకారం

మొదటిపేజీ తరువాయి..

సాధ్యాసాధ్యాలు అధ్య యనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నయిట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పు రేవంత్ రెడ్డి. లోకేష్, కేటీఆర్‌ను అర్ధరాత్రి పూట కలిశాడు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. అర్ధరాత్రి పోయి కలిసే అలవాటు రేవంత్ రెడ్డికే ఉన్నది, మా కేటీఆర్‌కు లేదు. ఈ రాష్ట్రం కోసం, ప్రజల కోసం మేము భయపడం. ఏదో ఒకటి చేసి మా పైన కేసులు పెడితే మేము భయపడతాం అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నాడు. మా పై తెలంగాణ ఉద్యమంలో 300 పైగా కేసు లు పెట్టారు. ఎన్ని కేసులు పెట్టిన భయప డేది లేదు. మా పైన ఇంటిలిజెన్స్ వ్యవస్థతో రేవంత్ రెడ్డి నిఘా పెడుతున్నాడు, మాకేం కాదు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల ఫోన్లను రోజూ ట్యాప్ చేస్తున్నాడు. మా వెనుక ఇంటలిజెన్స్ వాళ్ళను పెట్టి ఎక్కడ అంటే అక్కడ తిప్పుతున్నారు. మా చుట్టూ నిఘా పెట్టారు. మా అందరి ఫోన్స్ ట్యాప్ అవుతున్నవి. విలేకరుల ఫోన్ ట్యాప్ చేస్తున్నారా. నా తో విలేకరులు మాట్లాడేది ఎలా తెలుస్తుందని అన్నారు.

## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

మొదటిపేజీ తరువాయి..



ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్‌వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్‌ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్‌లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టుబడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.

## గాంధీ ఆస్పత్రిలో కాలం చెల్లిన మందులు

### అధికారుల తీరుపై మండిపడ్డ హెచ్‌ఆర్‌సి

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో గడువు ముగిసిన హెప-టైటిస్-బి వ్యాక్సిన్‌లను నిర్లక్ష్యంగా ఇవ్వడం పై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓ బాధితుడు హెచ్‌ఆర్సీని ఆశ్రయించాడు.. ఇదే అంశం పై గతంలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటో కేసు సైతం నమోదు చేసింది.. ఈ తాజా అంశంపై విచారించిన హెచ్‌ఆర్సీ .. బాధితుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించడం సరికాదని అసహనం వ్యక్తం చేసింది. ఆసుపత్రి సూపరిండెంట్‌తో పాటు- బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఈ అంశంలో కాలం చెల్లిన వ్యాక్సిన్ ఇచ్చిన ప్రతి బాధితునికి రూ.1,25,000/ చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. మందుల సేకరణ.. నిర్వహణ ప్రక్రియలో తగిన జాగ్రత్తలు.. చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది. ఈ సిఫార్సులు రెండు నెలల్లోపు అమలు చేయాలని కమిషన్ ఆదేశించింది.

# బిఆర్ఎస్ హయాంలో వేల ఫోన్ల ట్యాపింగ్

### సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన తీన్మార్ మల్లన్న



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**
బీఆర్ఎస్ పాలనలో వేల ఫోన్లు ట్యాప్ చేసి ప్రజాస్వామ్యాన్ని కేసీఆర్ ఖూనీ చేసిండని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విమర్శించారు. గురువారం ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ కేసులో సాక్షిగా తీన్మార్ మల్లన్న స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డ్ చేశారు. విచారణ అనంతరం మల్లన్న మీడియాతో మాట్లాడుతూ.. మావోయిస్టు సానుభూతిపరులనే ఆరోపణలతో మా ఫోన్లు ట్యాపింగ్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో తన రెండు ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని తెలిపారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ప్రజల అభీష్టానికి మద్దతుగా పోరాడుతున్నాననే నా ఫోన్ ట్యాప్ చేశారన్నారు. నాతో పాటు నా అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని.. మా కదలికలు తెలుసుకోవడానికి ట్యాపింగ్‌కు పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజల ఫోన్లు ట్యాప్ చేయాల్సిన అవసరం అప్పటి ప్రభుత్వానికి ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ తీవ్రమైన నేరమని.. ట్యాపింగ్‌కి పాల్పడిన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ట్యాపింగ్ విషయంలో నా అభిప్రాయాన్ని సిట్ అధికారులకు చెప్పానని.. అవసరమైతే మళ్ళీ పిలుస్తామని అధికారులు చెప్పారని తెలిపారు.

## హరిణి ప్రియ జ్ఞాపకార్థంగా నోట్ పుస్తకాల పంపిణీ చేసిన శ్రీశైలం గౌడ్



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 17):** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో, అకాలంగా ఈ లోకాన్ని విడిచిన హరిణి ప్రియ జ్ఞాపకార్థంగా స్మరణీయ కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా, తన మేనకోడలు హరిణి ప్రియ ప్రేమను, జ్ఞాపకాలను నిలిపే ప్రయత్నంగా, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం భావోద్వేగంగా మాట్లాడుతూ, "హరిణి ప్రియ మన మధ్య లేకపోవడం తీరనివేదన. కానీ ఆమె పేరును సేవా రూపంలో నిలిపేందుకు ఈ చిన్న ప్రయత్నం అని తెలిపారు. ఇక విద్యాభివృద్ధి కోసం అక్కడే పనిచేస్తున్న వాలంటీర్ టీచర్ లావణ్యకు ఒక్క నెల జీతంగా రూ.5000 చెక్కు, విద్యార్థులకు టై బెల్టులు రూ.4000 విలువ పుస్తకాలు, పెన్నులు రూ.3000 విలువ అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలో బాత్రూములు కట్టించలీ అని శ్రీశైలం గౌడ్ ను కోరగా.. స్పందిస్తూ.. విద్యార్థిని విద్యార్థుల కోసం బాత్రూం లు కట్టించడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజు , మాజీ ఉప సర్పంచ్ మన్మధ రెడ్డి, జగత్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, సురేష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హరి శంకర్, నికిలి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య కోసం కృషి చేస్తున్న యువకుడు

**ఆటో సదుపాయం కల్పించిన సాజిద్‌ను అభినందిస్తున్న సంతాపూర్ గ్రామస్తులు**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై17):** విద్యను అందరికీ సమానంగా చేర్చాలన్న మంచి ఆలోచనతో కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దూరంగా ఉండటంతో చిన్నారులకు రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్న విషయం తెలుసుకున్న సాజిద్, తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తెలుసుకొని తాను స్వయంగా ఖర్చులు భరిస్తూ విద్యార్థుల కోసం ఆటో సౌకర్యం ఏర్పాటు చేశారు. సాజిద్ తీసుకున్న ఈ సమాజ ప్రయోజనాత్మక నిర్ణయం గ్రామస్తులందరి అభినందనలందుకుంది. విద్యే భవిష్యత్ అని నమ్మి, చిన్నారులు చదువులో ముందుకు సాగేందుకు చేపట్టిన ఈ మంచి కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, రాములు, గ్రామ ప్రముఖులు చంద్రశేఖర్, రాజు, మహిపాల్, నర్సిరెడ్డి, నరేశ్, మైసయ్య, జంగయ్య, బాలరాజు తదితరులు పాల్గొని సాజిద్‌ను అభినందించారు.

## సాయిసన్నిధిలో శాస్త్రోక్తంగా వరుణ యాగం



**చింతపల్లి-నేటి ప్రభాత సూర్య (జూలై 17)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు సమృద్ధిగా వర్షించి రైతులను అన్ని విధాలుగా ఆ భగవంతుడు గట్టెక్కించేందుకు వరుణ దేవుడు సహకరించాలని వేలాదిమంది భక్తులు చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధి మందిరంలో భక్తులు గురువారం ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా వరుణ యాగం చేపట్టారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం రైతులు వేసిన పంటలకు సరి అయిన వర్షాభావ పరిస్థితులు లేకపోవడంతో నేటి వరకు కొన్ని గ్రామాలలో రైతులు పంటలు సాగు చేయలేకపోయారని చింతపల్లి సాయి మందిర దేవాలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ వారి బాధను వెళ్ళబుచ్చారు. గత సంవత్సరం జూన్, జూలై మాసంలో సరైన వర్షాలు కురిసి రైతులు సంతృప్తిగా ఉన్నారని, కానీ ఈ సంవత్సరం అడపా,దడపా కురిసిన వర్షాలతో మాత్రమే రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టారన్నారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని, వారన్నారు. మండలంలో సరైన వర్షపాతం లేకపోవడంతో వరుణ దేవుడు కరుణించి రైతులందరూ సంతృప్తిగా ఉండాలని, కోరుకుంటూ ఈ వరుణ యాగం చేపట్టామని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి గురువారం ఈ ఆలయానికి భక్తులు అధికంగా విచ్చేసి వరుణ యాగంలో భక్తులు పాల్గొనడం విశేషం అన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రైతులు భక్తులచే మధ్యాహ్నం స్వామివారికి సహస్ర గట్టాభిషేకం, పుష్పాభిషేకం, 101 కలశ పూజ వేద పండితులచే నీటిలో హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులచే సాయిబాబాకు హారతి చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు రైతులు ఈ వరుణ యాగంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల ప్రజలు, సాయి సన్నిధి ఆలయ పాలకవర్గం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్కారు దావకాన మండల కేంద్రంలోనే ఉండాలి

**- వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరు సురేష్**

**- మండల కేంద్రంలో ప్రెస్ మీట్**



**కరీంనగర్ (గన్నేరువరం)- నేటి ప్రభాత సూర్య:** సర్కారు దావకాన (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం) మండల కేంద్రంలో నే నిర్మించాలని వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరు సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ భవనాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసినట్లయితే వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రానికి దూరంగా గుట్టల్లో చెట్లల్లో నిర్మించడం తగదని సూచించారు. విజ్ఞప్తి దీక్షతో గన్నేరువరం గ్రామ ప్రజల ఆకాంక్షను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు తెలిపే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ నాయకులు దీక్షకు అనుమతి ఇవ్వకుండా చేయడం తగదని అన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రతిపక్షాలపై నిర్బంధం కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్కారు దావకాన మండల కేంద్రంలో ఏర్పాటు చేసే దిశగా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ ఆలోచించాలని సూచించారు. లేని పక్షాన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గన్నేరువరం గ్రామం నుండి సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని ఇప్పుడు నిర్మిస్తున్న ప్రదేశంలో పూర్తి కాకుండా అవసరమైతే కోర్టుకు వెళ్లి నిలుపుదల చేస్తానని అన్నారు. గన్నేరువరం మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణం జరిగే వరకు పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేస్తాం: నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్





**కార్మికులపై వేధింపులు మానుకోవాలి**

**రోజురోజుకు పెరుగుతున్న గ్యాస్ ఏజెన్సీల వేధింపులు**

**904/2015 మెమోను రద్దు చేయాలి**

**హైదరాబాద్-నేటి ప్రభాత సూర్య:** కుకింగ్ గ్యాస్ డెలివరీ కార్మికులను వేధిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేస్తామని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడంలేదని, ఇకముందు కార్మిక శాఖ అధికారుల భరతం కూడా పడతామని ఆయన పేర్కొన్నారు. గురువారం నాడు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కార్యవర్గము, సలహాదారులు సమావేశంలో యూనియన్ అధ్యక్షులు నకిరేకల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 30 వేల మంది గ్యాస్ డెలివరీ వర్కర్స్ వివిధ గ్యాస్ డీలర్ల వద్ద పనిచేస్తున్నారని ఏ ఒక్క గ్యాస్ ట్రేడర్ కూడా కార్మిక శాఖ నిబంధనలు పాటించకుండా వేధిస్తున్నారన్నారు. జీతాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించకుండా అన్యాయంగా అక్రమంగా అకారణంగా కార్మికులను తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ సలహాదారులు చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక శాఖ అధికారులు పూర్తిగా నిద్రపోతున్నారని అతి త్వరలో కార్మిక శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత మూడు నెలల క్రితం కమిషనర్ ను లిఖితపూర్వకంగా అపాయింట్మెంట్ కోరిన ఇప్పటివరకు అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సలహాదారులు కె వి గౌడ్ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలు అనేక రకాల వేధింపులకు పాల్పడుతున్నప్పటికీ కార్మికులు ఎంతో శ్రమకోర్చి పని చేస్తున్నారని ఆయన తెలిపారు. గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు తమకు ఉన్న రాజకీయ, ఆర్థిక బలాన్ని అడ్డుపెట్టుకొని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ పిఎఫ్ ఈఎస్ఐలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 904 మెమోను తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్మిక శాఖ అధికారులకు ఈరోజు సమ్మె నోటీసులు ఇస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నరసింగరావు అజయ్ రెడ్డి శ్రీకాంత్ బి రాజశేఖర్ ఎన్ అశోక్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గుండె రాణి**

**స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు బోనాల పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు**

**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 17):** కేశంపేట్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుండెరాణి. మాట్లాడుతూ..ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి అన్నదాతలు పాడిపంటలు సమృద్ధిగా పండించాలని, అదే విధంగా మండల ప్రజల పైన అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని, విద్యార్థులు ఉద్యోగస్తులు, మరియు అధికారులను మహిళలను, ప్రజాప్రతినిధులను, చల్లగా చూడాలని, గ్రామాలలో బోనాలు జరుపుకుంటున్న మహిళా మణులను మరియు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## సమాజ అభ్యున్నతికి పండుగ సాయన్న మార్గదర్శకం

**పండుగ సాయన్న జయంతి సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై 17):** సమాజ అభ్యున్నతికి పండుగ సాయన్న మార్గదర్శకం అని జూలపల్లి అనసూయమ్మ అన్నారు. పండుగ సాయన్న జయంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గం ప్రజ లకు మరియు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రజలకు పండుగ సాయన్న జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ నియో జకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అన సూయమ్మ ముదిరాజ్ వారు మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరంగా పోరాడిన గొప్ప నాయకుడు. ఆయన జీవిత సందేశాలు, నిబద్ధత నేటి తరం యువతకు మార్గదర్శకంగా నిలవాలి. ముదిరాజ్ సమాజం,కాక, అన్ని కులాల మధ్య ఐక్యతను పెంపొందించిన పండుగ సాయన్న సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి అని అన్నారు. ఇటువంటి మహానుభావుడి జయంతిని ఘనంగా జరుపుకోవడం ప్రతీ ఒక్కరికి గౌరవంగా భావించాలని పేర్కొన్నారు..

## ఉపాధ్యాయుల బదిలీలు ఉపసంహరించుకోవాలి

**- షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ డిమాండ్**

**- ఏబీ కాంప్లెక్స్‌లో ప్రెస్ మీట్**



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ (జూలై17):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఏబీ కాంప్లెక్స్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో ఉపాధ్యాయులను బదిలీల పేరుతో మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల మరియు ఇతర ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం బదిలీల ప్రక్రియ ఉపసంహరణ చేసుకోవాలని డిమాండ్ చేశారు..

చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలల సమస్యలు పక్కనపెట్టి ప్రభుత్వం ఉపాధ్యాయులను రాత్రికి రాత్రి బదిలీల పేరుతో ఇబ్బందులు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం అనగా ప్రజలు, అనే విషయం మర్చిపోయారని అన్నారు. ప్రభుత్వం మాట్లాడే విధానం చూస్తే ఒకలాగా ఉంది, పనిచేసే విధానం మరోక లాగా ఉంది అని ఎద్దేవా చేశారు. ఒకవైపు ప్రజాపాలన అంటారు. చేసే విధానం ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఇబ్బందులు చేస్తున్నారని అన్నారు. మేమంతా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాము, డాక్టర్లు టీచర్లు అడ్వకేట్లు ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్నాము అన్నారు. శిరీష లాంటి వారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విధానం గుర్తు చేశారు. ప్రభుత్వం అంటే విద్య ఉద్యోగం ఆరోగ్యం ప్రజలకు సౌకర్యాలు ప్రభుత్వ ఉద్యోగస్తులకు సౌకర్యాలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలి కానీ ఇబ్బందులు పెట్టే కార్యక్రమాలు చేయకూడదని తెలిపారు. ప్రభుత్వం బదిలీల పేరుతో తీసుకొచ్చిన పద్ధతిని తక్షణమే వెనక్కి తీసుకొని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

దేపల్లె అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉద్యోగస్తుల ను బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు చెప్పే పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో ఉన్నది ,వసతులు లేవు కానీ ఉద్యోగస్తులను బదిలీలు చేయడం ఎంతవరకు సరైన పద్ధతి అని అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తే విద్యార్థులు అధిక సంఖ్యలో చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలకు వస్తారని అన్నారు. సౌకర్యాల పైన శ్రద్ధ లేకుండా బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదని ఎద్దేవా చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పించడానికి ప్రభుత్వానికి శక్తి లేదా..? అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను అనవసరంగా బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదు, ఈ బదిలీలు వెనకకి తీసుకోవాలి ఎక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు అక్కడ పనిచేసే విధంగా చూడాలని లేనియెడల ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ ఇంచార్జ్అందే బాబయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గినారని ఉపాధ్యాయులను బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. దారిద్ర రేఖకు ఉన్న పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉంటే ఒకరిని చేయడం నలుగురు ఉంటే ఇద్దరినీ చేయడం ఈ పద్ధతి దురదృష్టకరమని అన్నారు. మొగిలిగిద్ద పాఠశాలలో ఎంతోమంది మేధావులు చదువుకున్నారు అందులో బూర్గుల రామకృష్ణారావు, హగోపాల్ లాంటి ప్రొఫెసర్లు ఎంతోమంది చదివారని గుర్తుచేస్తూ.. అలాంటి పాఠశాలలో ఉపాధ్యాయులను వేధించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు తగ్గించండి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడ పనిచేస్తున్న ఉద్యోగస్తులు అక్కడే ఉంచండి లేనియెడల పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని అన్నారు. ఉత్తరప్రదేశ్ లో ప్రభుత్వ పాఠశాలలు ఎలా పనిచేస్తున్నాయి ఒకసారి వెళ్లి చూడండి అని ప్రభుత్వానికి సూచనలు ఇచ్చారు. మన తెలంగాణ ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విషయం మర్చిపోయారా..? పరిస్థితులు ఎలా ఉంటాయి గుర్తు చేసుకోండి అని అన్నారు. అభివృద్ధిలో ప్రజా పాలనలో చిత్తశుద్ధి ఉంటే కొత్త ఉపాధ్యాయులను నియమించండి చదువుకున్న నిరుద్యోగులు చాలామంది ఉన్నారు కొత్త ఉపాధ్యాయులను నియమించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను మెరుగైన వసతులు కల్పించి ప్రజలకు అవగాహన కల్పించి విద్యార్థుల సంఖ్య పెంచండి కానీ ఉపాధ్యాయులను ఉన్నట్టుండిగా బదిలీలు చేయడం సరైన పద్ధతి కాదు పద్ధతి మార్చుకోవాలని ఎక్కడ పని చేసే ఉద్యోగస్తులు అక్కడే పని చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఒక సూచన చేశారు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తమ పిల్లల ను ప్రభుత్వ బడులలోచదివే విధంగా చొరవ తీసుకోవాలని ఈ సమావేశంలో గుర్తు చేశారు. ఈ పత్రిక సమావేశంలో భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా, దేపల్లి అశోక్ గౌడ్, చెంది మహేందర్ రెడ్డి, జె. నరసింహులు ప్రధాన కార్యదర్శి, టౌన్ అధ్యక్షుడు కే హరి భూషణ్, సీనియర్ నాయకులు పద్మకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

## కాంగ్రెస్ మండల బాస్ మస్కు కొనసాగింపు

- మండలాల అధ్యక్ష పదవికి తెర పడింది
- స్థానిక ఎన్నికలే లక్ష్యం
- కష్టపడ్డ వారికి పార్టీ టికెట్లు
- జడ్పిటిసి ఎంపీటీసీల గెలిపే లక్ష్యం



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 17):**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులను పాతవారిని కొనసా గిస్తున్నారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. గురువారం కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షుడు మస్కు నరసింహ ను స్థానిక ఎన్నికలు ముగింపు వరకు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అధ్యక్షులు పదవికి పోటీలో ఉన్న నాయకులకి తెరదిం చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో జడ్పిటిసి, ఎంపీపీ, మెజార్టీ ఎంపిటిసిలను గెలిపి లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే చెప్పినట్టు తెలిసింది. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నాయకులు కోరుతున్నారు. హైదరాబాదులో ఉన్న కాంగ్రెస్ నాయకులకు పార్టీ టికెట్ వచ్చే అవకాశం లేదని ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎవరైతే నిత్యం గ్రామాలలో ఉండి ప్రజా సమస్యల పైన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అం దుబాటులో ఉండి కష్టపడ్డ వారికి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు.అందుకని గ్రామాలలో ఉండే పార్టీ నాయకులను, కార్యకర్తలను గుర్తించి అధిష్టానానికి తెలపాలని సూచించారు. ప్రతి ఇంటికి, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలుఅమలుచేసినచరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు.

## బోనాల పండుగపై సమీక్షా సమావేశం



**తుర్కయంజాల్ -నేటి ప్రభాత సూర్య :**
తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలో బోనాల పండగకు సంబంధించి కమిషనర్ అమరేందర్ రెడ్డి వార్డ్ అధికారులు, జవాన్లు, ఎలక్ట్రీషియన్లతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే బోనాల పండగ కు సంబంధించి పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని గుడులు ఉన్న ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని, రోడ్ల పై మట్టి ఉండకుండా చర్యలు తీసుకోవాలని వీధి లైట్లు పని చేసేలా ఏర్పాట్లు చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలుగ కుండా ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని కాలనీ లలో పారిశుధ్య పనులు,దోమల నివారణ చర్యలు మురికి కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని,ఫాగింగ్ చేపట్టాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశం లో డి ఈ ఈ భిక్షపతి, ఏ ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఓ శ్రీనివాసులు, ఎస్ ఐ. వినయ్ కుమార్, వార్డ్ అధికారులు, జవాన్ లు, ఎలక్ట్రీషియన్స్ పాల్గొన్నారు.

## పర్వేదుల మిర్యాలగూడలకు నూతన బస్సు

**ప్రారంభించిన డిపో మేనేజర్ తల్లాడి రమేష్ బాబు**




**నేటి ప్రభాత సూర్య :**
దేవరకొండ ఆర్టీసీ బస్ స్టేషన్ నుంచి పర్వేదుల–మిర్యాలగూడ నూతన బస్సును ప్రారభించినట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ నుంచి ఉదయం 9:30 గంటలకు బయలుదేరి వయా పెండ్లిపాకుల, అజ్మాపురం, వద్దిపట్ల, పులిచర్ల, పర్వేదుల, చలకుర్తి, హాలియా మీదుగా మధ్యాహ్నం 12:30 గంటలకు మిర్యాలగూడ చేరుకుంటుందని చెప్పారు. తిరిగి అక్కడి నుంచి మధ్యాహ్నం 12:50 గంటలకు బయలుదేరి అదే రూట్ లో 3:50 గంటలకు దేవరకొండ చేరుకుంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు బస్సు ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల స్థలాలపై సర్వే



**నేటి ప్రభాత సూర్య :**
దేవరకొండ పట్టణంలోని ప్రధానమైనటువంటి నేషనల్ రహ దారిపై తరచుగా జరుగుతున్న ప్రమాదాల కారణాలను రోడ్డు పరి స్థితులను అధ్యయనం చేయడం కోసం దేవరకొండ పోలీసులు పుర పాలక అధికారులు మోటార్ వెహికల్స్ అధికారులు గురువారం పట్టణంలోని మనోజ్ థియేటర్ బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ పై అధ్యయనం చేశారు . ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఉషాశ్రీ దేవరకొండ సీఐ నరసింహులు మున్సిపల్ ఏఈ రాజు లు పరిశీలించి అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో బోనాల సందడి



**స్టీల్ పాత్రలో భోజనాలతో ప్రజలకు వినూత్న సందేశం**

**ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి**



**పీర్జాదిగూడ-నేటి ప్రభాత సూర్య:**
పీర్జాదిగూడ నగరపాలక సంస్థలో ఆషాడమసం బోనాలు ఘనంగా జరిగాయి. గురువారం కార్యాలయములోని బంగారుమైసమ్మ, ఉప్పలమ్మలకు కార్యాలయ సిబ్బంది బోనాలు సమర్పించారు. అనంతరం బర్తన్ బ్యాంక్ తో ప్లాస్టిక్ వస్తువులు వాడకుండా స్టీల్ పాత్రలతో భోజనాలు పెట్టి వినూత్నంగా ప్రజలకి సందేశం ఇచ్చారు, కార్యక్ర మంలో కొత్తగా చేరిన వార్డు అధికారులు సమన్వయంతో పని చేసి బోనాల పండగను విజయవంతం చేశారు. కార్యాలయ బోనాలతో నగరపాలక సంస్థ అంతా సందడితో నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాలు ప్రతిబింబిస్తాయని, ప్రజలు సుఖ సంతోషాలతో యుండాలని కమిషనర్ టిఎస్వీఎన్ త్రిల్లేశ్వర్రావు కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. సాయినాథ్ గౌడ్, ఎఇ వినిల్ కుమార్, మేనేజర్లు క్రాంతికుమార్, కిషోర్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, ఇఇ జి. బాలమురళికృష్ణ, ఇ.రాజేష్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరుణదేవుడు కరుణించాలని గ్రామదేవతలకు జలాభిషేకం





**చింతపల్లి-నేటిప్రభాత సూర్య (జులై 17)**
వరుణదేవుడు కరుణించి వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన చింతపల్లి గ్రామస్తులు, మహిళలు, రైతులు. గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామ దేవతలైన బొడ్రాయి, గ్రామదేవతలకు, శ్రీ రాజరాజేశ్వర ఆలయంలోని శివలింగం మునిగే వరకు అభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.వర్షాలు లేక నారు మడులు, వివిధ రకాల పంటలు, పత్తి పంటలు ఎండిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.వరుణ దేవుడు కరుణించి వర్షాలు విస్తారంగా కురిసి చెరువులు జలకళ సంతరించుకోవాలని, పంటలు సమృద్ధిగా పండి పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని గ్రామస్తులు, మహిళలు డబ్బు చప్పులతో ఊరేగింపుగా వెళ్లి కుంకుమ, పసుపు గ్రామదేవతలకు అలంకరించి నీళ్లతో అభిషేకించి, వరద పాశం పోసి వర్షాలు కురవాలని వేడుకున్నారు. సాయంత్రం సమయంలో వరుణ దేవుడు కరుణించి చిరుజల్లులు కురవడం విశేషం ఆనందం వ్యక్తం చేసిన చింతపల్లి గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో చింతపల్లి యాదవ సంఘం అధ్యక్షులు నేతాల్ల సైదేశ్వర్, కోశాధికారి గంట జగదీష్ యాదవ్, శివర్ల రమేష్ యాదవ్, నాగేష్, కడారి వెంకటయ్య, లింగం,సాయిలు, శివర్ల వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, ఎల్లంకి అశోక్, ఎల్లంకి రాములు, ఎల్లంకి రవి, కడారి రవి, కడారి మల్లయ్య, పెనువెల్లి వెంకటయ్య, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాలలకు రోస్టర్ పాయింట్‌ను మార్చాలి

**మాలలు ఓట్లు వేసి గెలిపిస్తే ఇదేనా బహుమానం**

**మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్**




**నేటి ప్రభాత సూర్య :**
మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్య ను 22 నుండి 7 కు మార్చాలని మాల సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు రాష్ట్రంలో సుమారు 36 లక్షలు ఉన్న మాలల సామాజిక వర్గానికి రోస్టర్ పాయింట్ 22 కేటాయించడం వలన విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ లు దక్కకుండా చేయడం అన్యాయమని దీనిని పూర్తిగా మాల సంఘాల జేఏసీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మాలల పాత్ర కీలకమని అన్నారు. మాలలకు రోస్టర్ పాయింట్లను తగ్గించకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రోస్టర్ పాయింట్ల సాధన కోసం మాల సంఘాల జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలల జెఏసి ఛీఫ్ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బేర బాలకిషన్, రాష్ట్ర మాల జెఏసి మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు చేపూరి నరసింహ, జిల్లా చైర్మన్ వీర్జాల వేణు, ముదుసు జాకబ్ ప్రతాప్, ఓయూ జేఏసీ అధ్యక్షులు నామా సైదులు, జిల్లా కార్యదర్శి కట్టా మురళి, రాహుల్, బోయిల అఖిల్, పిట్టల భాగ్యమ్మ, నామ నాగయ్య, నామ వేణు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నదీ జలాలపై కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి



**నేటి ప్రభాత సూర్య :**
తెలంగాణ రాష్ట్రంలో నదీ జలాలపై కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి అవలంబిస్తుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని నట్టేటముచ్చేం దుకు కుటీల ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు తెలంగాణ రైతాంగం రాజకీయ పార్టీలు మొత్తం గోదావరి జలాల మీద చర్చించుకుంటున్నాయని గోదావరి మీద పోలవరం నుండి పాత కర్నూలు జిల్లా నంద్యాల వద్ద బనకచర్ల వద్ద ప్రాజెక్టు పెద్ద ఎత్తున నిర్మాణం జరుగుతున్న నిర్మాణంపై చర్చ జరుగుతుందని తెలిపారు. అటువైపు గోదావరి కృష్ణా జీవ నదుల మీద అనేక సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నదీ జలాల పంపిణీ చేయాల్సినటువంటి నిగ్గర జలాలు వరద జలాలపై రెండు వేరువేరుగా వేరుపడ్డ జలాలకు పంపిణీ చేయాలని అడుగుతున్నారని తెలిపారు కేంద్ర ప్రభుత్వం నది జలాల పంపిణీ చేయకపోగా కొత్త సమస్యలను తెలంగాణలో సృష్టిస్తుందని తెలిపారు కేంద్రంలోని ప్రభుత్వానికి సహకరిస్తున్న చంద్రబాబు మెప్పు కోసం తెలంగాణ రాష్ట్ర రైతాంగాన్ని నష్టం చేయించే గోదావరి నది మీద కాళేశ్వరం పోలవరం నిర్మాణం జరుగుతుంటే నదీ జలాలు వాటా తేల్చకుండా కొత్తగా చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల పేరుతో గోదావరి జలాలను దోచుకోవడానికి కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత పరిచయాలతో చంద్రబాబుకు దాసోహం పలుకుతున్నారని తెలిపారు. ఒకనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బనకచర్ల ఎంతటికైనా పోరాటానికి సిద్ధమని అన్నారని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం అలవెన్స్ లో ఉన్న మోడీని లెక్కచేయకుండా మా ప్రభుత్వం కొట్లాడుతుందని తెలిపారని అన్నారు. కేంద్ర జల శక్తి మంత్రితో పిలుపు రావడంతో సీఎం నుండి ఢిల్లీకి పోవడం లేదని అని చెప్పిన రేవంత్ రెడ్డికి రాత్రికి రాత్రి ఢిల్లీ నుండి చంద్రబాబు నుండి ఫోన్ వచ్చిందో ఏమో తెలియదు కానీ తెల్లారే వరకే ఢిల్లీకి ప్రయాణమయ్యారని తెలిపారు. అక్కడ సైతం ప్రభుత్వ అధికారికంగా జరగాల్సిన కార్యక్రమం ప్రవేట్ హొటల్లో జరిగిందని అనంతరం జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న రేవంత్ రెడ్డి జల శక్తి మంత్రి చంద్రబాబుతో మంతనాలు జరిపి చావు కబురు చల్లగా చెప్పి నదీ జలాలపై ఒప్పుకునే ప్రసక్తే లేదని చెప్పడం జరిగిందని తెలిపారు. బనకచర్లపై ఎజెండా అంశమే లేదని చెప్పారు. అక్కడ మాత్రం ఐటెం నెంబర్ వన్ గా బనకచర్ల చేర్చబడిందని ముఖ్యమంత్రి రేవంత్ కి రెడ్డికి ఇంగ్లీష్ అర్థం కాలేదో తెలవదని అన్నారు చర్చ జరగలేదు కానీ రెండు రాష్ట్ర నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసుకుంటే దానికి కట్టుబడి ఉంటాం అన్నారని తెలిపారు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు టీ వీ ఎన్ రెడ్డి, గాజుల ఆంజనేయులు చందంపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు లోక్య నాయక్ నాయక్ వల్లపు రెడ్డి నరసింహ మోహన్ చంద్రమౌళి జానీ బాబా,రమేష్, గుండాల వెంకట్ , బొడ్డుపల్లి కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రంగారెడ్డికి శాలువాతో సత్కారం

**మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్**



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 17):**
తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డి ని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గురువారం అనంతరం.. కాంగ్రెస్ మండల అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎంపీపీ లకు ఎమ్మెల్యే సమీక్ష చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో యాచారం మండలాన్ని మెజార్టీ స్థానాలను కైవాసం చేసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పైన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు జరిగేలా చూడాలని వారితో ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను గుర్తించి అభ్యర్థులను ఎంపిక చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలకు పెరిగిన అడ్మిషన్లు



**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇన్చార్జ్**
ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలకు పెరిగిన అడ్మిషన్లు. మేటిల్లా, మాదా పురం గ్రామాల నుండి ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న విద్యా ర్థులు. పాఠశాల సమయానికి బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి గత వారంలో తెలియ జేశారు. సమస్యను తెలుసుకుని వెంటనే ఎమ్మెల్యే ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ కు ఆదేశాలు జారీ చేయగా స్పందించిన డిపో మేనేజర్ వెంకట నరసప్ప నేటినుండి బస్సును ప్రారంభించారు. ఉదయం ఇబ్రహీంపట్నం నుండి,పోచారం, మేటిల, ఎలిమినేడు,మాదాపురం". మలి సాయంత్రం మాదాపురం- ఎలిమినేడు మేటిల,పోచారం, ఇబ్రహీంపట్నం పాఠశాల సమయానికి బస్సు విద్యార్థులను చెరవేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ దేవత గుడిపనుల కోసం 10,000 వేలు ఆర్థిక సాయం



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య (జులై 17)**
గ్రామ దేవతల అనుగ్రహం ప్రతి ఒక్కరు పొందాలని గ్రామ పెద్దలు బొజ్జ నర్సిరెడ్డి పేర్కొన్నారు. గురువారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్ల గ్రామంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ గుడినిర్మాణ పనుల కోసం గ్రామపెద్ద బొజ్జ నర్సిరెడ్డి గురువారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుడి నిర్మాణ కమిటీ సభ్యులు గ్యార పోషయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించనున్న తరుణంలో దాతల సహకారంతో అమ్మవారి గుడి పనులను పూర్తి చేసేందుకు గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గుడి కమిటీ సభ్యులు దాతను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు గ్యార పోశయ్య, దాత బొజ్జ నర్సిరెడ్డి, రిటైర్డ్ తెలుగు మాస్టారు శ్యామ్ సుందర్, గ్రామ పెద్దలు దాసు, టిడిపి జిల్లా నాయకులు ఉప్పల రమేష్, కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, సూర్య జోన్ ఇన్చార్జ్**



తెలంగాణ రోడ్డురవాణాసంస్థ ఇబ్రహీం పట్నం డిపోలో 18వ తేదీ శుక్రవారం (నేడు) మధ్యాహ్నం12:00 గంటల నుండి 1:00 గంట వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహించనున్నామని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప తెలిపారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పరిధిలోని ప్రయాణికులు పాల్గొని తమ విలువైన సూచనలు,సలహాలు తెలియజేయాలని కోరారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959226141.

# తాండూరు బస్ డిపోలో సౌకర్యాలు కల్పించాలి

### - డిపో మేనేజర్కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



నేటి ప్రభాత సూర్య : తాండూరు బస్ డిపోలో సౌకర్యాలు కల్పించాలని బీజేపీ నాయకులు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం తాండూరు పట్టణంలోని బస్ డిపో మేనేజర్ సురేష్ బాబు ను కలిసి ప్రస్తుతం తాండూరు బస్ డిపో బస్టాండ్ లోని ప్రయాణికులకు ప్రజలకు కనీస సౌకర్యాలు అయినటువంటి రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేకపోవడం, మూత్రశాలలు నిర్వహణ లేకపోవడం, మంచినీటి సదుపాయము అదేవిధంగా ఆటో జీప్ రవాణా సౌకర్యాల కోసం స్థలాని కేటాయించడం వాటిపై చర్యలు తీసుకుంటామని వివరించారు. రానున్న శ్రావణమాసం సందర్భంగా హిందువులకు ప్రత్యేక పూజల నిమిత్తము పుణ్యక్షేత్రాలకు బస్సుల నియమించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ ,కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, తాండూర్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ ,కందనెల్లి సంగమేశ్వర్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, మంతటి రాజు , జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బండారి శ్రీకాంత్ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన డిఎంహెచ్ఓ లలితా దేవి





నేటి ప్రభాత సూర్య : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ లలితా దేవి అన్నారు. గురువారం తాండూర్ పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఇందిరానగర్ లోని ఆరోగ్య కేంద్రాన్ని, పాత తాండూర్ లోని ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. మాతా శిశు సంక్షేమ ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు. ఆసుపత్రిలో జరుగుతున్న డెలివరీల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్యంపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో పలు రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న డయాలసిస్ అందుకున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరానగర్ లోని ఆరోగ్య కేంద్రాన్ని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి హాస్పటలను పరిశీలించారు. ఆసుపత్రులకు వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలన్నారు. అదేవిధంగా సిబ్బంది కూడా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించడంలో ప్రతి ఒక్కకి పాత్ర కీలకమన్నారు. అందుకోసం ఆస్పత్రిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉజ్జయిని మహాకాళీ ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు

### 20వ తేదీ ఆదివారం రోజున అమ్మవారికి ఘనంగా బోనాల సమర్పణ




నేటి ప్రభాత సూర్య : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి సమీపంలో కొలువైన శ్రీ ఉజ్జయిని మహాకాళీ ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారికి విశేష అభిషేకం పుష్పాభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. 19వ తేదీ శనివారం శాఖా అంబరి అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. 20 వ తేదీ ఆదివారం అమ్మవారికి ఘనంగా బొనాలు మొక్కులు చెల్లించి సాయంత్రం గొర్రె పోతుల పలహార బండి పోతురాజుల విన్యాసాలతో మహిళా కళాకారులతో డప్పు చప్పుల్ల మధ్య పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి శోభాయాత్ర జరపనున్నట్లు పేర్కొన్నారు ఈ ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# దళితుల పై దౌర్జన్యం చేస్తూ, అరాచకాలకు పాల్పడుతున్న జుంటిపల్లి మాజీ సర్పంచ్‌ని వెంటనే అరెస్టు చేయాలి

### - కేవీపీస్ దళిత ప్రజాసంఘాల డిమాండ్



నేటి ప్రభాత సూర్య : దళితుల పై దౌర్జన్యం చేస్తూ, అరాచకాలకు పాల్పడుతున్న జుంటిపల్లి మాజీ సర్పంచ్ ని వెంటనే అరెస్టు చేయాలని కేవీపీస్ దళిత ప్రజాసంఘాల డిమాండ్ చేశాయి.

గురువారం తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కేవీపీఎస్ సీఐటీయూ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం డీటీ శివకుమార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, మాట్లాడుతూ జుంటిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల శ్రావణ్ రెడ్డి యొక్క పొలంలో నారు గుంటిని ట్రాక్టర్ రోటివేటర్ తో దున్ని నందుకు అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పెండ్యాల వెంకటరామిరెడ్డి గుంటుపల్లి గ్రామంలో మొన్న జరిగిన సంఘటనపై వెంకటరామిరెడ్డి పై కేసు నమోదు చేయగా ఇది మనసులో పెట్టుకొని గ్రామంలో ఎక్కడ బడితే అక్కడ నానా బూతులు తిడుతూ నేను తలచుకుంటే రోజుకు ఒక్కరిని పంపిస్తానని గ్రామంలో అరచకాలు సృష్టిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం మాది నేను చెప్పినట్టు పోలీసులు వింటారు. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండని అని భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నాడు. వెంకటరామిరెడ్డి పై గతంలో అనేక నేర ఆరోపణలు ఉన్నాయి. జుంటిపల్లి గ్రామంలో ఆయన అనుచరులతో దాడి చేయించడానికి ప్రయత్నిస్తున్నాడు. మీరు దళితులు,మేము రెడ్డిలము మీకు మాకు ఏమి సంబంధం అని కులం పేరుతో దూశించి,కారుతో గుద్ది చంపుతా నని,బెదిరింపులకు పాల్పడుతున్న,పెండ్యాల వెంకటరామిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అదేవిదంగా జుంటిపల్లి గ్రామంలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ ప్రజా ప్రతినిధిగా ఉన్నప్పుడు దళితుల పై, మహిళలపై,అనగారిన వర్గాలపై ,పేదలపై దాడులు,దౌర్జన్యాలు చేశారు అని అన్నారు. దళిత నెత్తి వెంకటప్ప ను బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ,కరెంట్ షాక్ పెట్టి చంపేస్తానని బెదిరిస్తున్న వెంకటరామిరెడ్డి వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలి అని డిమాండ్ చేశారు. తాండూర్ నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ మహిళల పైన దళితులపైన దాడి చేసిన వారిని అరెస్టు చేయకుండా దళితులపై దాడి చేసిన వారితో కుమ్మక్కై వత్తాసుపలుకుతున్న తాండూర్ డిఎస్పి పై చర్య తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వికారాబాద్ ఎస్పీ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.నెత్తి పకిరప్ప, నెత్తి నర్సింలు, బల్ల పకీరప్ప,బుడేం అంజిలప్ప, గౌరీ చిన్న హనుమంతు బొంతు లక్ష్మప్ప, గాంరేపు ఆనందం, బల్ల రాములు డప్పు పకిరప్ప,బల్ల శంకర్ కర్ని రాజు,బుడేం మోగలప్ప, కర్ణి కృష్ణ, సిరిమన్ గారి వెంకటప్ప, బసవరాజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారంచేడు బాధితులు నడిపిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది

### - కెఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జయరాజు





నేటి ప్రభాత సూర్య : కారంచేడు బాధితులు నడిపిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కెఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జయరాజు అన్నారు. కారంచేడు దళిత మృతవీరుల సంస్మరణ సభ గురువారం కారంచేడు, చుండూరు దళిత మృతువీరుల సంస్మరణ సభ కులనిర్మూలనా పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కెఎన్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల చంద్రప్ప అధ్యక్షతన తాండూరు పట్టణంలో నిర్వహించారు. ఈ సభకు కెఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు జయరాజు, కెఎన్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ , బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్ కుమార్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ కమల్ అతర్, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి అబ్బనీ బసయ్య, పీడీ ఎస్ యు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్ వక్తలు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 17, జూలై 1985, కారంచేడు నరమేధం గత నాలుగు దశాబ్దాలుగా మానకుండా సలుపుతున్న నెత్తుటి గాయమని కారంచేడు మాదిగలపై వందలాదిమంది కమ్మకుల ఉన్మాదుల గుంపు దాడి చేసి, కత్తులు బరిసెలు గుడ్డలతో విచక్షణ రహితంగా నరకడం జరిగిందని వివరించారు. స్త్రీలు వృద్ధులు పసిపిల్లలు అనే తేడా లేకుండా అనేకమంది తలలు పగలగొట్టడం జరిగిందని, కాళ్లు చేతులు తెగ్గోసారు అని పేర్కొన్నారు. తేదీ 16 జూలై, 1985 నాడు తాగే నీటిని కలుషితం ఎందుకు చేశారని ప్రశ్నించినందుకు దళితులపైన ఇంతటి నరమేధాని చేయడం జరిగిందని అన్నారు. సుదీర్ఘ పోరాటంతో విజయం సాధించిన బాధితులు ఏమాత్రం రాజులేని పోరాటం నడిపి దేశం మొత్తం కారం చెడు వైపు తిరిగి చూసేలా చేసిన బాధితుల పోరాటం వలన 30 అక్టోబర్ 1994 న జిల్లా కోర్టులో దోషులకు శిక్ష పడిందని, కానీ బెన్ఫిట్ ఆఫ్ డౌట్ కింద 24 జులై 1998 హైకోర్టు కేసును కొట్టి వేసిందని , ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాజీపడని బాధితులు సుప్రీంకోర్టు దోషులకు శిక్షలు వేసిందని దిమావ్యక్తం చేశారు. కారంచేడు బాధితులు నడిపిన పోరాటం ఇప్పటికి ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎన్నో సవాలను ప్రశ్నలకు సమాధానాలను అందిస్తూ కారంచేడు ఉద్యమం కొనసాగిందని తెలియజేశారు. అనేక హక్కులు, ఎస్సి, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఇలాంటి వాటిని సాధించి దళిత ఉద్యమ ప్రస్థానానికి నాంది పలికిందని పేర్కొన్నారు. దళిత ఆత్మగౌరవ ప్రతిఘటన పోరులో అసులు బాసిన కారంచేడు దళిత మృతవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెఎన్ పి ఎస్ నాయకులు, కళాకారులు , యువకులు, ప్రజలు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా మహిళలు ఎదగాలి

### మహిళల ఆర్థిక అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యం

### మహిళల పేరు మీదే రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్ల జారీ

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న విప్







నేటి ప్రభాత సూర్య : మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని మహిళలు ఆర్థిక అభివృద్ధి తోనే దేశ ప్రగతి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు వేములవాడ పట్టణంలో డిఆర్డిఏ సేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మహిళల సమైక్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు బ్యాంక్ లింకేజి ఇటీవల మరణించిన మహిళా సంఘ సభ్యుల ప్రమాద బీమా చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు అనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మహిళా సంఘంలను ఏ మాత్రం పట్టించుకోలేదని చివరికి మూడు సంవత్సరాల వడ్డీని ఎగ్గొట్టినట్లు తెలిపారు మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంప్ ధాన్యం కొనుగోలు రైస్ మిల్ వంటి అనేక వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ప్రభుత్వం నూతనంగా అందించే రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీద మంజూరు చేస్తుందని తెలిపారు గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల జమ చేశామని అన్నారు. రైతు భరోసా క్రింద పెట్టుబడి సహాయంఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9రోజులలో 9 వేలకోట్ల రూపాయల జమ చేశామని, రైతు బీమా కు 3 వేల కోట్ల అందించామని అన్నారు.

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అయ్యప్ప శ్రీ ఆదర్శ గ్రామ సంఘాలకు సంబంధించి నాలుగు ఎకరాల భూమిలో నాలుగు కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు 36 లక్షలతో మహిళా సమైక్య సంఘానికి ఆర్టిసి బస్సు కొనుగోలు చేసి అందజేయడం జరిగిందని తెలిపారు. 2024 25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 20084 కోట్లు 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని తెలిపారు 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యురాళ్లకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన లోన్ బీమా ప్రమాద బీమా స్కీం వలన ఎంతో మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రమాదవశాత్తు ఎవరైనా సంఘ సభ్యులు చనిపోతే వర్ తీసుకున్న రుణం మాఫీతో పాటు పదిలక్షల వరకు ఇన్సూరెన్స్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు లోన్ బీమా ప్రమాద బీమా వంటి పథకాలను గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆలోచించ లేదని అన్నారు ఇప్పటివరకు వేములవాడ నియోజకవర్గంలో 37 మందికి 40.43 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికీ ఆశీర్వాదాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ శేషాద్రి మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు చెలకల తిరుపతి కచకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాజీ కౌన్సిలర్లు అన్ని మండల ఏపీఎం లు మహిళా సమైక్య సంఘ అధ్యక్షురాలు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



నేటి ప్రభాత సూర్య : వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామానికి చెందిన నాగుల వేణు ఇటీవల మృతిచెందగా అలాగే రుద్రవరం గ్రామానికి మాజీ ఎంపిటిసి అల్వాల పరుశరాములు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట నాయకులు మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి ఆర్సి రావు లక్ష్మణ్ బుర్ర రాజశేఖర్ సాయి నడిగొట్ల హరికృష్ణ మెడికల్ రాజిరెడ్డి కట్ట తిరుపతి కట్ట ఎల్లయ్య గుండెల్లి శ్రీనివాస్ తునికి నరేష్ పచిమట్ల శ్రీనివాస్ తునికి శ్రీకాంత్ పార్వతి అంజి కుశ మల్లయ్య ఎరుకల కిషన్ పార్వతి అంజయ్య కూతురు బక్కయ్యా ఎల్లా రాంరెడ్డి చిట్కూరి అశోక్ మునుకుట్ల సునీల్ అనుముల భరత్ ఎరుకల లచిరెడ్డి ఎరుకల రాజిరెడ్డి అభిమన్యు మెరుగు శ్రీనివాస్ సందీప్ రెడ్డి ఎర్రం రవి తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ





నేటి ప్రభాత సూర్య : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోరెం తడగొండ గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ లను బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సబ్ సెంటర్లోని అన్ని రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఇమినైజేషన్ డ్యూ లిస్టు రిజిస్టర్ యు విన్ యాప్ లో వ్యాక్సినేషన్ చేసిన పిల్లల వివరాలు అప్డేట్ చేయాలని వ్యాక్సిన్ వేసిన తర్వాత అరగంటసేపు పిల్లలను అబ్జర్వ్ చేయాలని అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్కూల్ హాస్టల్స్ ను తరచూ విజిట్ చేయాలని పిల్లలకు ఆరోగ్య సూచనలు ఇవ్వాలని అసంక్రమిత వ్యాధులు బిపి షుగర్ క్యాన్సర్ సంబంధించి న్యూ రిజిస్ట్రేషన్స్ ఫాలో అప్ రోజువారీగా చేయాలని నేషనల్ ప్రోగ్రామ్స్ కి సంబంధించిన టీబీ లెప్రసీ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి మందులు అందజేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ జిల్లా టీబీ లేప్రొసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ రామకృష్ణ సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటాం



నేటి ప్రభాత సూర్య : నిబంధనల ప్రకారం ఎరువులు విత్తనాలు విక్రయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాహాఆదేశించారు చందుర్తి మండలంలోని మరిగడ్డ శ్రీ పవన కుమార ఫెర్టిలైజర్ దుకాణం చందుర్తి మండల కేంద్రం సనుగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు విత్తనాలు దుకాణాల్లోహానిలువలు పరిశీలించి వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలోని సేల్స్ స్టాక్ రిజిస్టర్ పరిశీలించి గోదాం ను తనిఖీ చేశారు అనంతరం కలెక్టర్ మాట్లాడారు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని యజమానులను కలెక్టర్ హెచ్చరించారు ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం



## అదరగొట్టిన భారత మహిళల జట్టు




సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్‌ను 3-2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్‌ఇండియా, ఇప్పుడు అదే జోష్‌లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్ శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62బి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్?తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రీచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20బి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య చేధనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.

## తొక్కిసలాట పాపం ఆర్‌సీబీదే

### హై కోర్టుకు నివేదిక సమర్పించిన కర్ణాటక ప్రభుత్వం

ఐపీఎల్ 2025 విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాట పాపం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే అని కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. హై కోర్టుకు సమర్పించిన నివేదికలో ఆర్‌సీబీ బాధ్యతారాహిత్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్‌ను ఓడించి ఆర్‌సీబీ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ టైటిల్ సాధించడంతో ఆ జట్టు ఆటగాళ్లు, అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది.బెంగళూరు నగరం వేదికగా నిర్వహించిన విజయోత్సవ వేడుకలకు లక్షలాది మంది అభిమానులు తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. మరో 50 మంది గాయపడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ సంఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక హైకోర్టు సమగ్ర విచారణ జరిపి నివేదికను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించిన నివేదికను కర్ణాటక ప్రభుత్వం హైకోర్టుకు అందజేసింది. అందులో సంచలన విషయాలను వెల్లడించింది. 'ఆర్‌సీబీ నిర్లక్ష్యంతోనే తొక్కిసలాట జరిగింది. విజయోత్సవ వేడుకల విషయంలో ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ఏకపక్షంగా వ్యవహరించింది. పోలీసులను సంప్రదించకుండా.. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సోషల్ మీడియా వేదికగా విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని అభిమానులకు పిలుపునిచ్చింది. ఆర్‌సీబీ షేర్ చేసిన ఓ వీడియోలో ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ స్వయంగా అభిమానులు విజయోత్సవ వేడుకల్లో భాగం కావాలని పిలుపునిచ్చాడు. ఈ పోస్ట్‌ను 44 లక్షల మంది వీక్షించారు. ఈ వీడియో కారణంగా సుమారు 2-3 లక్షల మంది అభిమానులు స్టేడియానికి వచ్చేలా చేసింది. చిన్నస్వామి స్టేడియం సీటింగ్ కెపాసిటీ 35 వేలు కాగా.. అభిమానులు లక్షల్లో తరలి వచ్చారు. గేట్ నంబర్ 1, 2, 21 వద్ద అభిమానులు గేట్లను బద్దలు కొట్టి లోపలికి వచ్చే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలోనే తొక్కిసలాట జరిగింది. ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌తో పాటు ఈవెంట్ ఆర్గనైజింగ్ కంపెనీ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) మధ్య సమన్వయం లేకపోవడమే ఈ దురదృష్టకర ఘటనకు కారణం. జ్యుడీషియల్ కమిషన్ నివేదిక ప్రకారం స్టేడియం లోపల 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారు. బయట ఎవరూ లేరు. అంబులెన్స్‌లు కూడా ఘటన స్థలం వద్ద లేవు. పోలీస్ యంత్రాంగం వైఫల్యం కూడా ఉంది.'అని కర్ణాటక ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది.

## జడేజా రాణించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది

ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్ గెలవడానికి 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ప్రతిస్పందనగా భారత జట్టు 170 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయలేకపోయారు. దీంతో చివరికి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని ఇంగ్లాండ్ నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగలిగింది. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 104 పరుగులు చేశాడు. అతనితో పాటు, జేమీ స్మిత్ 51 పరుగులు, బ్రైడాన్ కార్స్ 56 పరుగులు అందించారు. దీనికి ప్రతిస్పందనగా, టీం ఇండియా కూడా తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ సాధించగా, అతనితో పాటు రిషబ్ పంత్ 74 పరుగులు, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు.



## మోనికా పాట కోసం బాగా కష్టపడ్డా: పూజాహెగ్డే



రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'కూలీ' సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం వర్క్ చేశారు నటి పూజా హెగ్డే. మోనికా బెల్లూచి అంటూ సాగే ఈ పాట ప్రస్తుతం ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పూజాహెగ్డే, సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌కు సినీప్రియులు ఫిదా అయ్యారు. ఈ పాటకు వస్తోన్న ఆదరణను ఉద్దేశించి తాజాగా పూజాహెగ్డే ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీనిని ఆదరించిన వారందరికీ ధన్యవాదాలు చెప్పారు. కాలు బెణికినప్పటికీ పాట కోసం వర్క్ చేసినట్లు- ఆమె చెప్పారు. మోనికాపై మీరు చూపిస్తోన్న ప్రేమాభిమానానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ఎంతగానో శ్రమించిన పాట ఇది. విపరీతమైన వేడి, ఎండ, దుమ్ము. కాలు బెణికిన తర్వాత నేను చేసిన తొలి సాంగ్ అయినప్పటికీ ఇవేమీ స్క్రీన్‌పై కనిపించకుండా కేవలం గ్లామరస్‌గా ప్రేక్షకులను అలరించేందుకు శ్రమించా. మోనికా కోసం నా బెస్ట్ ఇచ్చా. థియేటర్లలో చూసినప్పుడు ఇది తప్పకుండా అద్భుతంగా ఉంటుంది. నేను మీకు మాటిస్తున్నా. మీరంతా డ్యాన్స్ చేస్తారు. ఈ టాస్క్‌లో నాకు సపోర్ట్‌గా నిలిచిన డ్యాన్సర్లకు థాంక్యూ అని ఆమె చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మహాశివరాత్రి నాడు ఈ పాట షూట్ చేసినట్లు- ఆమె చెప్పారు. ఆరోజు తాను ఉపవాసం ఉన్నట్లు- తెలిపారు. యాక్షన్ థ్రిల్లర్ మూవీగా 'కూలీ' సిద్ధమవుతోంది. హార్బర్ ఇతివృత్తంగా సాగే కథ ఇది. నాగార్జున, అమిర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, శ్రుతిహాసన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల 'మోనికా' పాటను టీమ్ విడుదల చేసింది. ఇప్పటివరకూ ఈ పాట తెలుగు, తమిళం, హిందీలో 21 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. సౌబిన్ షాహిర్ డ్యాన్స్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# సినిమా




## బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

### సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.

## హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

### ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి

హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీళ్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.